Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Editor : Dama Vijaya Kumar | Volume : 2 | issue: 41 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 2 | సంచిక :41 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | వెల : 3 | పేజీలు : 4






## అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..

- స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం



## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..

- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

# ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!

- ఏపీకి మరో వందేభారత్
- కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు
- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ/అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. - మిగతా3లో




# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 14న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్
- 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు బుధవారం (11-02-2026) నుంచి ప్రారంభం కానున్నాయి. ముందుగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నెల 14వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దాదాపు 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రేపు మధ్యాహ్నం సమావేశం కానున్న మంత్రివర్గం అసెంబ్లీలో ప్రవేశపెట్టే వివిధ బిల్లులకు ఆమోదం తెలపనుంది. - మిగతా3లో

# 'నా పుస్తకం స్టేటస్ ఇదే'

- 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై ఎంఎం నరవణే ట్వీట్
- 24 గంటల్లో రెండోసారి 'పెంగ్విన్' వివరణ
- ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకేలా ఉండవని చెప్పిన ప్రచురణ సంస్థ




# ఆర్టీసీలో 7,673 పోస్టుల భర్తీకి అనుమతించండి

- ప్రభుత్వానికి మంత్రి మండిపల్లి ప్రతిపాదన
- ఏపీఎస్ఆర్టీసీపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమీక్ష
- ఆర్టీసీలో 7,514 మంది ఉద్యోగుల పదోన్నతి, నైటవుట్ అలవెన్స్ బకాయిల చెల్లింపుపై చర్చ
- 7,673 పోస్టుల భర్తీకి అనుమతించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఏపీఎస్ ఆర్టీసీలో ఖాళీగా ఉన్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్ తదితర పోస్టులకు ప్రాధాన్యతతో భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ విభాగాల్లో 7 వేల 673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరాలని సూచించిన మంత్రి, అనుమతి రాగానే - మిగతా3లో



## రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

- అతి పెద్ద రక్షణ ఒప్పందానికి ఈ వారమే డీల్!
- 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
- హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

# ఆ భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం

- చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోందని జగన్ ఆరోపణ
- 11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శ
- 'కాగ్' లెక్కల ప్రకారం రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి కేవలం 1.97 శాతం మాత్రమేనని వెల్లడి
- పన్నుల వసూళ్ల వృద్ధిలో 23 రాష్ట్రాల్లో ఏపీకి 22వ స్థానం లభించిందని ఎద్దేవా
- అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని తీవ్ర విమర్శ



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు. ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 2025-26లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొనడాన్ని జగన్ తప్పుబట్టారు. ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. ఈ లెక్కలు ఏ స్వతంత్ర సంస్థ ఇచ్చినవి కావని, కేవలం చంద్రబాబు కార్యాలయంలో సృష్టించినవని ఆయన విమర్శించారు. ప్రభుత్వం - మిగతా3లో

# అసోంలో 2.4 లక్షల ఓట్లు తొలగింపు

- ఎస్ఐఆర్ అనంతరం కొత్త ఓటర్ల జాబితా విడుదల
- రాష్ట్రంలో మొత్తం 2,49,58,139 మంది ఓటర్లు
- మొదట ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితాను గత ఏడాది డిసెంబర్ 27న ప్రకటించారు
- రాష్ట్రంలోని 126 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ నిర్వహించి తాజా జాబితా విడుదల



# గొడుగులు సమర్పణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
శ్రీకాళహస్తి దక్షిణ కైలాసంగా ఖ్యాతి గడుస్తున్న శ్రీకాళహస్తీశ్వర ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొదటి రోజైన భక్తకన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణము రోజున బ్రహ్మోత్సవాలలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి వాహన సేవలకు అలంకరించేందుకు చెన్నై హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ట్రస్టీ ఆర్.ఆర్ గోపాల్ జీ ఆధ్వర్యంలో ఐదు గొడుగులను శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ అధికారులు , శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ చేతులు మీదుగా మంగళవారం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానానికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ప్రత్యేకంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటం తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల హిందూ ధర్మార్థ సమితి ట్రస్ట్ ట్రస్టీ ఆర్. ఆర్ గోపాల్ జీ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అనుగ్రహంతో గత 15 సంవత్సరాలుగా శ్రీకాళహస్తీశ్వర ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రియ భక్తుడైన భక్త కన్నప్ప కొండపై కైలాసనాథ స్వామి ధ్వజారోహణం రోజున ఈ గొడుగులను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఏఈఓ మోహన్, విద్యాసాగర్, శ్రీకాళహస్తీశ్వరాలయం ట్రస్టీ బోర్డు సభ్యులు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎంసుబ్బయ్య కోరారు. అనంతరం అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు ఆర్థిక తోడ్పాటు, విద్యా మౌలిక సౌకర్యాలు కల్పిం చాలని కోరినట్లు ఆయన తెలిపారు. నారా లోకేష్ బాబు సానుకూలంగా స్పందించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# పుష్ప పల్లకి సేవకు భారీ ఏర్పాట్లు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 10:**
వీ కోటలో ఫిబ్రవరి 11 2026వ తేదీ జరగబోవు శ్రీవీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి సందర్భంగా ఆలయ ధర్మకర్త జి ఎం ఎస్ సుబ్బన్న, ఆలయ నిర్వాహక కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయము విద్యుత్ దీపాలతో... పచ్చని తోరణాలు, పందిళ్ళతో రూపురేకులు దిద్దుతున్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి పుష్ప పల్లకి ను పురస్కరించుకొని వీ.కోట పట్టణం దుర్గా నగర్ మొదలుకొని వీకోట లాంగ్ బజార్, శ్రీ వేణుగోపాలస్వామి వీధి, పట్రాపల్లి మరియు దాసర్లపల్లి వరకు విద్యుత్ దీపాలతో వీకోట పట్టణం మొత్తం వైకుంఠమును తలపించే విధంగా విద్యుత్ కాంతులలో మెరిసిపోతున్నది.

# వాటర్ బాటిల్స్ వితరణ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు 650 కేసుల వాటర్ బాటిల్స్ ను పలువురు దాతలు అందజేశారు. శ్రీకాళహస్తి టెక్స్ టైల్స్, రెడీమేడ్ సంఘం జైన్స్ అసోసియేషన్ జులుగంటి సుబ్బారావు, జులుగంటి ప్రకాష్, తేర్ల లక్ష్మి నరసింహ, ప్రకాష్ తదితరులు సంయుక్తంగా 96 వేల రూపాయల విలువైన 650 కేసుల విలువైన వాటర్ బాటిల్స్ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ ,దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టీ.బాపిరెడ్డి చేతులు మీదుగా అందించారు.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

# భక్తకన్నప్ప స్వామి వారి ధ్వజారోహణము





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
శ్రీకాళహస్తి దక్షిణ కైలాసంగా పిలువబడే శ్రీకాళహస్తి పట్టణం లోని శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో భక్తాగ్రేసురుడైన భక్తకన్నప్ప కు తొలిపూజతో భవుని బ్రహ్మోత్సవాలకు మంగళవారం అంకురార్పణ జరిగింది. పరమశివునికి అత్యంత ప్రీతి పాత్రు డైన భక్తకన్నప్ప ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలు ప్రారంభించ డం ఆనవాయితీగా వస్తోంది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ముక్కంటి ఆలయంలో భక్తకన్నప్ప ఉత్సవమూర్తికి విశేష అలంకరణ చేశారు. స్వామి వారిని సర్వాలంకారణ భూషితుణి చేశారు. ఈ అలంకరణలో భక్తకన్నప్ప దేదీప్యమానమై వెలిగి పోయారు. అలంకరణ పూర్తి చేసిన తరువాత ఆలయ పండి తులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తకన్నప్ప ఉత్సవమూర్తిని మంగళవాయిద్యాలు, మేళ తాళా ల మధ్య భక్తకన్నప్ప కొండపైకి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ఆలయంలో ఉత్సవమూర్తిని ఉంచారు. ఆలయంలో స్వామి వారికి పూజలు చేశారు. ఆ తరు వాత భక్తకన్నప్ప ఆలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్తం భానికి కొడిని ఎగురవేసి శాస్త్రోక్తం గా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించడానికి వందలాది మంది భక్తులు భక్తకన్నప్ప కొండ పైకి తరలి వచ్చారు. ధ్వజారోహణం వీక్షించి మంత్రముగ్ధుల య్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జ ల వెంకట సుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపి రెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టేసాయి,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, పలువురు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# వి.కోట పోలీస్ స్టేషన్కు డ్రోన్ కెమెరాలు విరాళం

## పుష్ప పల్లకి ఊరేగింపు పై గట్టి నిగా... సీఐ సోమశేఖర్ రెడ్డి.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
వి.కోట పట్టణంలోని వేణుగోపాలస్వామి వీధిలో గల సుప్రభా త్ మహిళ పరస్పర స్వచ్ఛంద సేవా సంస్థ సీఈవో ఉదయ సాగర్‌రెడ్డి తన తాత్పృతాన్ని చాటుకున్నాడు. వీకోటలో జరగ బోవు శ్రీవీరాంజనేయస్వామి పుష్పపల్లకి సేవను పురస్కరించు కొని వీకోట పోలీస్ స్టేషన్‌కి సుమారు లక్ష రూపాయల విలువ చేసే డ్రోన్ కెమెరాలను సీఐ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వీకోట పోలీస్ స్టేషన్‌కి ఉచితంగా అందించినారు. ఈ సందర్భంగా వి.కోట పోలీస్ స్టేషన్ సీఐ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వీకోట పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్ర మాలు పై గట్టిగా నిఘ ఉంచామని దీనికి తోడు డ్రోన్ కెమె రాలను ఏర్పాటు చేస్తున్నామని దీని వలన సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమా లకు ఎవరైనా పాల్పడిన దాన్ని చిత్రీకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు. డ్రోన్ కెమెరాలు విరాళంగా ఇచ్చిన సుప్రభాత్ సీఈవో ఉదయ సాగర్ రెడ్డికి వీకోట సిఐ సోమశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసినారు. వీకోటలో జరగబోవు శ్రీవీరాంజనేయస్వామి పుష్పపల్లకి సేవా సందర్భం గా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి బందోబస్తును పోలీస్ శాఖ చేత ఏర్పాటు చేస్తు న్నారు. పుష్ప పల్లకిని పురస్కరించుకొని పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు వీకోట పట్టణంలోనికి భారీ వాహనాల ను నిషేధిస్తూ....అనవసరంగా తిరిగే వాహనాలను కూడా కట్టుదిట్టం చేస్తున్నామని,పట్టణంలోనికి బస్సులు, లారీ లు, ఇతరత్రా భారీ వాహనాలు రాకుండా పూర్తిగా రవాణా రూట్ మారు స్తున్నట్లు తెలియజేసినారు. గత సంవత్సరం జరిగిన పుష్ప పల్లకి ఊరేగింపులో జరిగిన లోపాలను అను రించి ముందస్తుగానే కొందరి పైన నిఘా ఉంచామని, వి కోట పట్టణం నాలుగు మాడ వీధులు పూర్తిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినామని వీకోట పట్టణం మొత్తం సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఎప్పటికప్పుడు రికార్డు అవుతుంది అని, పుష్ప పల్లకి రోజు ఎవరైనా అతిగా ప్రవర్తిస్తే వారిపైన వెంటనే కేసులు నమోదు అవుతాయని మరియు వారిని వెంటనే తమ అదుపులోకి తీసుకుంటామని తెలియ జేశారు. గత సంవత్సరం అనవసరంగా లా అండ్ ఆర్డర్ కు ఇబ్బంది. కలిగించిన కొంత మంది యువకులను మండల మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో అలాంటి వ్యక్తులను హౌస్ అరెస్టులకు కూడా అనుమతించామని, విపరీతమైన శబ్దాలు గల సౌండ్ బాక్స్‌లను, (డీజేస్పీకర్లు)నిషేధించడం అయినదని, అమిత మైన శబ్దాలు ప్రదర్శించే పరస వాణిజ్య వస్తువులను అమ్మ కూడదని దుకాణదారులకు తెలియజేశామని, ప్రశాంత వాతా వరణంలో భక్తిశ్రద్ధలతో స్వామివారి పూజారి పల్లకి సేవా కార్యక్ర మాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్ప పల్లకి నిర్వాహకులకు,పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని తెలి యజేసి నారు. ఈ కార్యక్రమంలో వీ.కోట ఎస్సైలు జావిద్ భాష, షేక్ షావలి, ఏఎస్ఐ జై కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యం కోసం బండ్ల గణేష్ పాదయాత్ర

## అలిపిరికి చేరుకున్న సినీ నిర్మాత.. సంఘీభావం తెలిపిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**
రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గత దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమంగా అరెస్టు చేసిన ఘటన పట్ల తీవ్ర ఆవే దన వ్యక్తం చేస్తూ, ఆయన ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తూ ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, హైదరాబాద్ నుండి తిరుమల వరకు సుమారు 500 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి శ్రీకలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటా నని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. ఆ మొక్కును నెరవేర్చుకునే క్రమంలో చేపట్టిన ఈ దీర్ఘ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేసి నేడు తిరుపతిలోని అలిపిరి వద్దకు ఆయన చేరు కున్నారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేకంగా కలుసుకుని సంఘీభావం తెలియ జేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధికి మొక్కు తీర్చుకు నేందుకు బండ్ల గణేష్ చేసిన ఈ పాదయాత్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల ఆయనకున్న అపారమైన అభిమానానికి, నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్సీ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజలకు మంచి పాలన అందాలనే సంకల్పంతో చేసిన ఈ పాదయాత్ర ప్రజల్లోనూ విశేష స్పందనను రాబట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత కాలం సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా ప్రార్థించినట్లు చెప్పారు. బండ్ల గణేష్ చేసిన ఈ పాదయాత్ర రాజకీయాలకు అతీతంగా విశ్వాసం, అభిమానానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

కాలం చెల్లిన చట్టాలు రద్దు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినందున అందుకు తగ్గట్టుగా సవరణలు చేయనున్నట్లు సమాచారం. ఈ సమావేశాల్లో ముందుగా ఉదయం 10 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గత 20 నెలల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందిస్తున్న సంక్షేమం, 2047 లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 14వ తేదీన వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. 15 శాతం వృద్ధి హామీల అమలుకు తగ్గట్టుగా వనరుల సమీకరణే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టింది.

ఆర్థిక చిత్రం పరిమితుల మేరకు బడ్జెట్ రూపకల్పన: ఆర్థికశాఖ అధికారులు, ఆర్థిక మంత్రితోనూ బడ్జెట్ రూపకల్పనపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అనేకసార్లు సమావేశం అయ్యారు. ఆ తర్వాత ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అందరు మంత్రులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించారు. ఆయా శాఖల్లో వారి ప్రాధాన్యాతలను పరిగణనలోకి తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక చిత్రం పరిమితుల మేరకు బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రమే సాయం చేస్తున్నందున మిగిలిన ప్రాజెక్టులైన హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల, వంశధార, మహేంద్రతనయ, గాలేరు-నగరి తదితర ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రాజెక్టులకు నిధులు అవసరం ఉంది.

ప్రధానంగా ప్రాజెక్టుల నిర్వహణ నిధులు, గోదావరి, కృష్ణా కరకట్టలు, డెల్టా కాలువల ఆధునికీకరణకు ఖర్చు చేయాల్సి




ఉంది. సభలో చర్చించేందుకు మొత్తం 23 అంశాలను అధికారపక్షం సిద్ధం చేసింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం, పరకామణి చోరీ అంశాలపై సభా వేదికగా వాస్తవాలు బయటపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. బుధవారం ఉదయం వెంకటపాలెం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించి సీఎం చంద్రబాబు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభకు హాజరు కానున్నారు. గవర్నర్ ప్రసంగం వరకు వైఎస్సార్సీపీ వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష: రేపు శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్‌లో సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత శాఖల నుంచి ఖచ్చితమైన సమాధానాలు సకాలంలో అందేలా చూడాలని స్పష్టం చేశారు.

# మళ్లీ ఎలక్షన్ ఫీవర్..
# స్థానిక సంస్థలకు ఎన్నికలు.

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కసరత్తు ప్రారంభమైంది. ఓటర్ల జాబితా తయారీ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. జనవరి ఒకటో తేదీ ప్రామాణికంగా ఓటర్ల జాబితా నవీకరించాలని.. మార్చి 9వ తేదీ నాటికి ఓటర్ల తుది జాబితా ప్రకటించాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. మరోవైపు ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగియనుంది. అలాగే గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది.ఏపీలో మళ్లీ ఎన్నికల హడావిడి మొదలు కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. ఒకటి రెండు నెలల్లో ఏపీలోని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా కొత్త ఓటర్ల జాబితా రూపకల్పన కోసం ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం నోటిఫికేషన్లు జారీ చేసింది. ఓటర్ల జాబితా తయారీని వెంటనే ప్రారంభించాలని.. మార్చి నెల 9వ తేదీన ఫోటోలతో సహా ఓటర్ల తుది జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ నీలం సాహ్ని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు సీఈవో కార్యాలయం నుంచి అసెంబ్లీల వారీగా ఓటర్ల జాబితాలు సేకరించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఆ వివరాలను సర్వర్లలో రికార్డు చేసింది.మరోవైపు మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులకు లాగిన్లు ఇచ్చారు. ఈ లాగిన్ల ద్వారా జాబితాలు సేకరించుకుని.. వాటిలో నుంచి మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగానే ఓటర్ల జాబితా తయారు చేయనున్నట్లు తెలిపింది. 2026 జనవరి ఒకటో తేదీని ప్రామాణికంగా తీసుకుని ఓటర్ల జాబితా అప్ డేట్ చేయాలని సూచించింది.ఏపీలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. 87 నగర పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం మార్చి 17తో ముగుస్తుంది. ఇక 36 పట్టణ స్థానిక సంస్థలలో కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగలేదు. ఈ నేపథ్యంలోనే ఈ రెండూ కలిపి 123 పట్టణ స్థానిక సంస్థలలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీటిలోని వార్డులు, డివిజన్ల వారీగా ఓటర్ల జాబితా తయారు కానుంది. అలాగే ఏపీలోని 13,098 పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుంది. 253 పంచాయతీల్లో వివిధ కారణాలతో ఎన్నికలు నిర్వహించలేదు. తాజాగా మొత్తంగా



13,351 పంచాయతీలలోనూ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి

స్థానిక ఎన్నికలు బహిష్కరణ ఆలోచనలు?

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. మున్సిపల్, పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగియగానే, వాటిని స్పెషల్ ఆఫీసర్ల పాలనలోకి వెళ్లనివ్వకుండా వెంటనే ఎన్నికలు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు. ముందుగా గ్రామ పంచాయతీలకు, ఆపై పరిషత్ ఎన్నికలకు, చివరగా మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్‌ను సిద్ధం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రతిపక్ష వైసీపీని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు వైసీపీకి పెను సవాలుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ క్యాడర్ ఇంకా కోలుకోలేదు. ఈ తరుణంలో ఎన్నికలకు వెళ్తే పరాభవం తప్పదనే భయం పార్టీ నేతల్లో కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలోని కొన్ని వర్గాలు ఈ ఎన్నికలను బహిష్కరించాలనే తీవ్ర ఆలోచన చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఒకసారి ఎన్నికలను బహిష్కరిస్తే గ్రామస్థాయిలో క్యాడర్ పూర్తిగా నిస్తేజమైపోతుందని, అది పార్టీ ఉనికికే ప్రమాదమని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పోటీ చేస్తే ఓటమి భయం, తప్పుకుంటే క్యాడర్ దూరం.. ఈ విచిత్ర పరిస్థితి నుంచి బయటపడటానికి వైసీపీ న్యాయపోరాటాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని భావిస్తున్నారు. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు లేదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఎన్నికలను వాయిదా వేయడానికి చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన అనుభవం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి ఎన్నికలను ఆలస్యం చేయడమే శ్రేయస్కరమని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి శ్రేణులు ఈ ఎన్నికల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాయి. గ్రామాల్లో పట్టు పెంచుకోవడానికి ఇది సువర్ణావకాశమని భావిస్తున్న కూటమి నేతలు, క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. వైసీపీ తన వ్యూహాలను మార్చుకోకపోతే, పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు ఏకపక్ష ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి ఏపీ స్థానిక ఎన్నికలు కేవలం పదవుల కోసం కాకుండా, రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోవడానికి చేసే జీవన్మరణ పోరాటంగా మారనున్నాయి.

## ఇంకా లడ్డూ మంటలు

గత కొద్దిరోజుల నుండి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా అని తేడా లేకుండా, ఎక్కడ చూసినా తిరుమల తిరుపతి లడ్డు మ్యాటర్ పై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. 2019 వ సంవత్సరం నుండి 2024 వ సంవత్సరం మధ్యలో భక్తులకు ఇచ్చిన లడ్డూ ప్రసాదం లో కల్తీ జరిగిందని కోర్టుకు ూమి 300 పేజీల నివేదిక ఇచ్చింది. ఇంత స్పష్టంగా కల్తీ జరిగింది అనే విషయాన్ని ూమి నివేదిక లో ఇస్తే, ఎక్కడ తమ వైసీపీ పార్టీ కి నష్టం కలుగుతుందో అనే భయంతో ఆ పార్టీ నాయకులూ పెద్ద ఎత్తున మేము తప్పు చేయలేదు, కల్తీ జరగలేదు, ూమి అదే నివేదిక ఇచ్చింది, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరూ కూడా భక్తులకు అబద్దాలు చెప్పి మోసాలు చేశారు, వాళ్ళు క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ జగన్ దగ్గర నుండి పార్టీ నాయకుల వరకు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు.అయితే దీనిని కూటమి నాయకులు కూడా సమర్ధవతంగా ఉన్న వాస్తవాలను జనాలకు తెలుపుతూ కల్తీ లడ్డు వ్యవహారంలో వైసీపీ నాయకులను తిప్పి కొట్టారు. ఇప్పుడు ఈ ూమి ఇచ్చిన నివేదిక ని నేషనల్ మీడియా కవర్ చేస్తోంది. దీని మీద డిబేట్స్ పెట్టి వైసీపీ పార్టీ ని ఒక రేంజ్ లో ఏకిపారేస్తున్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం ఇంకా తమ వైపు తప్పు లేదనే వాదన తీసుకొస్తున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం లో ఖఆ చైర్మన్ గా పని చేసిన వై వీ సుబ్బారెడ్డి మాత్రం తిరుమల లడ్డూ తయారీ కోసం ఉపయోగించిన నెయ్యి లో కల్తీ జరిగింది అనే విషయం వాస్తవమే అని నేషనల్ మీడియా లో నోరు జారడం తో వైసీపీ పూర్తి స్థాయిలో డిఫెన్స్ మోడ్ లోకి వెళ్ళిపోయింది.అయితే పవన్ కళ్యాణ్ అభిమానులు గత వైసీపీ హయం లో లడ్డూ నాణ్యత గురించి భక్తులు సోషల్ మీడియా ద్వారా ట్వీట్స్ రూపం లో ఇచ్చిన ఫిర్యాదులను ఆధారాలతో సహా మళ్లీ బయటకు తీశారు. ఇది ఇప్పుడు సెన్సేషనల్ టాపిక్ గా మారిపోయింది. రసాయనాలు ఉపయోగించిన లడ్డూల ఆకారాలు ఎలా ఉన్నాయో ఈ క్రింది ట్వీట్ లో చూడండి. అవే లడ్డూలు కొన్ని రోజులకు పిండి పిండిగా మారిపోవడం వంటివి కూడా ఆ ఫోటోలో చూపించారు. ఇవన్నీ వై వీ సుబ్బా రెడ్డి దృష్టికి వెళ్లాయి. ల్యాబ్ లో టెస్టులు చేయగా, కల్తీ జరిగింది అంటూ రెండు రిపోర్ట్స్ కూడా వచ్చాయి.

## ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!

-మొదటిపేజీ తరువాయి

ఇదే సమయంలో, బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటిపండ్ల ఎగుమతికి వీలుగా, 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని కోరారు. అలాగే ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే ఇటార్సీ-విజయవాడ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌కు, ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిపాదించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా శ్రీశైలం మహాక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ సర్వీసును నడపాలని చంద్రబాబు కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు, అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే మంత్రిని కోరారు. సీఎం వినతులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

**ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!**

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో వేర్వేరుగా భేటీ అయ్యారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమైన చంద్రబాబు, రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యర్థాల నిర్వహణకు (వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని 'జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్'గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ. 276 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించామని, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ. 105 కోట్లను వెంటనే మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) తిరిగి లాభాల బాట పట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక చేయూత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు, అలాగే స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల అవిరళ కృషితోనే ఇది సాధ్యమైందని కుమారస్వామికి వివరించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాలు సాధించడమే కాకుండా, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ఐఎన్ఎల్ విషయంలో భవిష్యత్తులో కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే రకమైన తోడ్పాటును, సహకారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ భేటీల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారాన్ని సాధించేందుకు చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## ఆ భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

చెబుతున్న వృద్ధి నిజమైతే, పన్నుల రాబడిలో కూడా అదే స్థాయి పెరుగుదల కనిపించాలని జగన్ అన్నారు. కానీ, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలలకు విడుదల చేసిన లెక్కలు ప్రభుత్వ బూటకపు ప్రచారాన్ని బట్టబయలు చేశాయని తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి సగటున కేవలం 1.97 శాతంగా మాత్రమే ఉందని, ఇది దిగ్భ్రాంతికరమని అన్నారు. “11 శాతం పైగా జీఎస్‌డీపీ వృద్ధి సాధిస్తున్న రాష్ట్రంలో పన్నుల రాబడి 2 శాతం లోపు ఎలా ఉంటుంది? ఈ వింత గణాంకాలు చూసి ప్రపంచ ఆర్థికవేత్తలు కూడా ఆశ్చర్యపోతారు“ అని జగన్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో, దేశంలోని 23 రాష్ట్రాలకు సంబంధించిన పన్నుల రాబడి వృద్ధిపై 'కాగ్' విడుదల చేసిన గణాంకాలను జగన్ ప్రస్తావించారు. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో, అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటని అన్నారు. ఇదే చంద్రబాబు '22వ ర్యాంక్ విజన్' అంటూ ఆయన సెటైర్లు వేశారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఏదైనా విషయంలో మొదటి స్థానంలో ఉందంటే అది అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపులు, తప్పుడు ప్రచారంలో మాత్రమేనని జగన్ తీవ్రంగా విమర్శించారు.

## ఆర్టీసీలో 7,673 పోస్టుల భర్తీకి అనుమతించండి



-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యత క్రమంలో పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. 2020లో ఆర్టీసీలో 51 వేల 488 మంది ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం 44 వేల 131 మంది మాత్రమే ఉన్నారని రానున్న 3 ఏళ్లలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ కానున్నందున ఉద్యోగుల భర్తీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. సచివాలయంలోని తన ఛాంబర్లో ఏపీఎస్ ఆర్టీసీలోని పలు అంశాలపై మంత్రి మండిపల్లి సమగ్రంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉద్యోగుల ప్రమోషన్లు, బకాయిల చెల్లింపులు, నియామకాలు, వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు, కారుణ్య నియామకాలు, సీనియారిటీ జాబితాలు, కోర్టు కేసుల స్థితిగతులపై అధికారులకో మంత్రి విస్తృతంగా చర్చించారు. వైద్య కారణాలతో రిటైర్ అయిన ఉద్యోగుల గురించి చర్చించారు. 2020 జనవరి నుంచి వైద్య కారణాలతో 682 మంది ఉద్యోగులు రిటైర్ అయినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 36 మందికి ప్రత్యామ్నాయ ఉద్యోగం, మిగిలిన 646 మంది ఉద్యోగులకు ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉందని వివరించారు. ఒక్కో ఉద్యోగికి రూ.15 లక్షల చొప్పున మొత్తం ఆర్థిక భారం 96.90 కోట్ల రూపాయులు చెల్లించాల్సి ఉందని వివరించారు. 202526 ఏడాదిలో అర్హులైన 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగుతోందని ఈ నెల 20వ తేదీ లోపు ఎంప్యానెల్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. సీనియారిటీ జాబితాల ఆధారంగా డీపీసీలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. కోర్టు కేసుల స్థితిగతులపై అధికారుల నుంచి నివేదిక తీసుకున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరిత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ఉద్యోగాలు: ప్రభుత్వంలో విలీనం తర్వాత మెడికల్ అన్‌ఫిట్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలని గతంలో కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కీలక అదేశాలు జారీ చేసింది. 2020 జనవరి 1 తర్వాత మెడికల్ అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు ఆర్టీసీలో లేదా ప్రభుత్వ విభాగాల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కాక మునుపు మెడికల్ అన్‌ఫిట్ అయిన డ్రైవర్లకు మాత్రమే ప్రత్యామ్నాయ ఉద్యోగాలిచ్చే విధానం అమల్లో ఉండేది. ఇకపై ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు, సహా మిగిలిన ఉద్యోగులందరికీ ప్రత్నామ్నాయ ఉద్యోగాలివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## కుప్పం డంపింగ్ యార్డ్‌కు క్లీనింగ్ మిషన్

### త్వరలో పనులు ప్రారంభం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ శుభ్రత పనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధునిక క్లీనింగ్ మిషన్ కుప్పానికి చేరుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మిషన్ ద్వారా డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయంగా శుభ్రపరిచే పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన వెల్లడించారు. డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నెలకొన్న అపరిశుభ్రత, దుర్వాసన, ప్రజారోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే క్లీనింగ్ మిషన్‌ను కుప్పంకు చేరుకున్నట్టు తెలిపారు. ఈ మిషన్ ద్వారా చెత్తను వేరు చేయడం, శుభ్రతను మెరుగుపరచడం, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం సాధ్యమవుతుందని కమిషనర్ వివరించారు. డంపింగ్ యార్డ్ శుభ్రత పనులు ప్రారంభమైన అనంతరం స్థానిక ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. మున్సిపాలిటీ సిబ్బంది, పారిశుధ్య కార్మికుల సమన్వయంతో పనులు వేగవంతంగా చేపడతామని స్పష్టం చేశారు. కుప్పం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపాలిటీ ముందుకు సాగుతోందని, ప్రజలు కూడా చెత్త నిర్వహణలో సహకరించాలని కోరారు.

### చిత్తూరుజిల్లా సబ్ జూనియర్

## షూటింగ్ బాల్ జట్ల ఎంపిక పోటీలు



**రామకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

చిత్తూరు జిల్లా సబ్ జూనియర్ బాలల షూటింగ్ బాల్ జట్ల ఎంపిక పోటీలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాలలో జరగనున్నాయి. ఫిబ్రవరి 12, గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్తూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేశ్, ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్, గురుకులం ప్రిన్సిపల్ రజిని కుమార్లు తెలిపారు. 2010 ఏప్రిల్ 1 తర్వాత జన్మించిన క్రీడాకారులు ఈ పోటీలకు అర్హులని, వారు ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకువచ్చి పాల్గొనాలని ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ సూచించారు. ఎంపికైన చిత్తూరు జిల్లా బాల బాలికల జట్లు పల్నాడులో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో జరిగే 9వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటాయి. వివరాలకు 9618330565, 6301831236 నంబర్లకు సంప్రదించవచ్చు.

### బాధిత పోలీసు కుటుంబాలకు

## IDRF నిధి చెక్కులు అందించిన చిత్తూరు : ఎస్పీ తుషార్ డూడి



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి10:**

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐడీఆర్‌ఎఫ్ నిధి నుంచి రూ.1 లక్ష విలువైన మూడు చెక్కులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఎస్పీ తుషార్ డూడి. గుడిపాల పోలీస్ స్టేషన్‌లో ఆక్సిడెంట్‌లో మరణించిన పీసీ 3472 జ్యోతీశ్వర్ కుటుంబానికి రూ.50 వేల చెక్కు, జిల్లా పోలీస్ కార్యాలయ ఏఎఓ బాలాజీ వెంకటమోహన్, సీనియర్ క్లర్క్ మధు కుటుంబాలకు రూ.25 వేల చెక్కులు ఆసుపత్రి చెల్లింపులకు ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి పోలీస్ శాఖ తరపున అన్ని సహాయాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్ ఎస్ఆర్ రాజశేఖరరాజు, చిత్తూరు ఎస్‌డీపీఓ టి సాయినాథ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పోక్సోపై

## అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**



బీఎస్ కన్నన్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, హైస్కూల్‌లో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శివశంకర్, ఏఎస్ఐ వెంకటేశులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలు, అదనపు ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖరరాజు పర్యవేక్షణలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహ నిరోధక చట్టం, సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ నష్టాలు, పోక్సో చట్టం, హెల్ప్‌లైన్ నంబర్లు, శక్తి యాప్ ప్రాముఖ్యతపై వివరించారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న వయసులో మంచి చెడు తెలుసుకోవాలని, అనవసర తాకితేనో చెప్పి గురువులు, తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాల్యవివాహం చట్టవిరుద్ధమని, 18 సంవత్సరాల లోపు పెళ్లిలో చదువు, ఆరోగ్యం దెబ్బతింటాయని హెచ్చరించారు. పోక్సో చట్టం కఠినమైనదని, లైంగిక వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులకు చెప్పాలని చెప్పారు. అత్యవసరాల్లో 112, 1098 నంబర్లు ఉపయోగించాలని సూచించారు. శక్తి యాప్ ద్వారా ఒక్క బటన్‌తో పోలీసులకు సమాచారం చేర్చుకోవచ్చని, మహిళల భద్రతకు ఉపయోగపడుతుందని వివరించారు. సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వాడకం వల్ల రోడ్డు ప్రమాదాలు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### తిరుపతి జిల్లా పుత్తూరు డిఎస్ పి,సబ్ రిజిస్ట్రార్ సిబ్బందితో

# ఎఫ్ ఆర్ టి ఐ నేతలు ముమ్మర భేటీ





**తిరుపతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

ఎఫ్ఆర్ టిఐ జాతీయ గౌరవ అధ్యక్షులు పి.చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు ఎం. ప్రసాద్ సూచనల మేరకు,జాతీయ సంయుక్త కార్యదర్శి కె.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో దేశ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి జిల్లాలో, పుత్తూరు డి ఎస్ పి జి.రవి కుమార్‌తో, సబ్ ఇన్స్పెక్టర్ వి అశోక్, పుత్తూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సీనియర్ అసిస్టెంట్‌తో, కలిసి చట్టాలతో కూడిన ఫోరం ఫర్ ఆర్ క్యాలెండర్ ను అందించి, సంబంధిత శాఖల అధికారుల నుంచి సామాన్య ప్రజలకు కూడా కావలసిన సమాచారాన్ని ఆర్‌టిఐ చట్టం నిర్దేశిత గడువు లోపల అందించాలని తెలియచేశారు. ఆర్‌టిఐ సెక్షన్స్ చట్టం ప్రకారం, వారి శాఖ నుంచి సమాచా రం ప్రజలకు సత్వరం అందేలా చేస్తామని తెలిపారు. ఆ సందర్భంలో, సీనియర్ అసిస్టెంట్ పుత్తూరు సబ్ రిజిస్ట్రార్ కొంతకాలంగా అందుబాటులో లేరు, సెలవులో ఉన్నారు. ఆ నియోజక వర్గ, మండల ప్రజల ల్యాండ్‌కు సంబంధించిన అన్నీ డాక్యుమెంట్స్ వారే చూస్తు న్నామని చెప్పటం గమనార్హం. ఈ సందర్భంలో, సామాన్య ప్రజల పట్ల, సమాజం పట్ల తమ దైన శైలిలో బాధ్యతగా ఉంటున్న, ఎఫ్ఆర్‌టిఐ రిజిస్టర్ సంస్థ అన్ని శాఖల నేతలు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సిబ్బందిని, ప్రజలు అందరికీ కూడా పారద ర్శకంగా గవర్న మెంట్ నుంచి మంచి సర్వీస్ అందిస్తూ, ఎక్కడా అక్రమాలు, అవినీతికి తావు లేకుండా చూడాలని తెలిపారు. వారు సమాధానంగా చెపుతూ... వారి ఆఫీసు పరంగా ముఖ్యంగా సామా న్య ప్రజలకు కూడా సేవలు సకాలంలో అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ నేత కె .అజయ్ ప్రసన్న కుమార్‌తో పాటు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డిసిఎస్ రాయల్, తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ బి.వెంకట్, తిరుపతి జిల్లా మహిళా ఇంచార్జి, పుత్తూరు, నగరి, సత్యవేడు నియోజక వర్గంల ప్రెసిడెంట్ వి.జయ లక్ష్మీ, తిరుపతి జిల్లా ఇంచార్జి అధ్యక్షులు మరియు కమిటీ ప్రెసిడెంట్ జి.వేణు గోపాల్ పాల్గొన్నారు.

### చిత్తూరు జిల్లా డీఎన్‌టీ సంఘాల

## గిరిజనులకు గుర్తింపు కార్డుల పంపిణీ





**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ, పరివర్తన సేవా సంస్థ సంయుక్తంగా పబ్బన చేను మిట్ట యానాది కాలనీలో డీఎన్‌టీ సంఘాల యానాది సభ్యులకు అటవీ ఫలసాయ సేకరణ గుర్తింపు కార్డులు పంపినాయి. మంగళవారం తిరుపతి డివిజనల్ మేనేజర్ ఎమ్ఆర్‌సివి గిరిబాబు ఆదేశాల మేరకు 42 మందికి కార్డులు పంపణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో కె కృష్ణమూర్తి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ డి సందీప్ చేతులుంచి పంపిణీ జరిగిందని డీఎన్‌టీ సీడ్ ప్రాజెక్టు ఉమ్మడి చిత్తూరు జిల్లా పల్లం అమరనాథ్ తెలిపారు. సమావేశంలో మాట్లాడిన కె కృష్ణమూర్తి, ఎన్ సందీప్ గిరిజనులు అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తారని, చట్టపరంగా గుర్తింపు కార్డులు పొంది ఫలసాయం సేకరించాలని సూచించారు. అడవి హాని చేయకుండా, నిషేధిత ఉత్పత్తులు ఉపయోగించకుండా, పునరుత్పత్తికి దోహదపడాలని సలహా ఇచ్చారు. సేకరించిన దుంపలు, గడ్డలు, ఆకులు, కాయలు, గింజలు ప్రాసెస్ చేసి సంస్థలకు అమ్మితే గిట్టుబాటు ధరలు లభిస్తాయని చెప్పారు. పరివర్తన సేవా సంస్థ అధ్యక్షుడు పి అమర్నాథ్ మాట్లాడుతూ దళారుల వద్ద తక్కువ ధరలకు అమ్మకుండా సంస్థల సహకారంతో మార్కెటింగ్ చేసి ఆదాయం పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈ మల్లికా, పి రమేష్, ఢిల్లీ బాబు, కన్నమ్మ, సరోజమ్మ, నేలమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టంగుటూరు మండలానికి గర్వకారణం

### శివపరం ఈశ్వర్ చల్లాకు జాతీయ సాహిత్య అవార్డు





**హైదరాబాద్, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం శివపరం ఈశ్వర్‌చల్లా సాహిత్య రంగంలో చేసిన అమరత్వకాంక్షల సేవలకు జాతీయ సాహిత్య అవార్డు ఉత్తమ దర్శకుడు - రచయిత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన ఘన కార్యక్రమంలో ప్రముఖ నటుడు, ప్రజాప్రతినిధి బాబు మోహన్ చేతుల మీదుగా ఈ గౌరవపూర్ణ పురస్కారాన్ని శివపరం ఈశ్వర్‌చల్లా స్వీకరించా రు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్క రించి, జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రాన్ని అంద జేశారు. కార్యక్రమానికి హాజరైన సాహిత్య, సినిమా ప్రముఖులు శివపరం ఈశ్వర్ చల్లాను ఘనంగా అభినందించారు. ఈవిజయం టంగు టూరు మండలానికి, ప్రకాశం జిల్లాకు గర్వ కారణంగా నిలిచింది. స్థానికులు తమ సహోద్యోగి సాఫల్యంపై మకరందంగా ఉన్నారు.

### తిరుమల లడ్డూ ప్రసాదంపై

## అసత్య ఆరోపణలు మానుకోవాలి

### మండల వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి



**ఓజిలి చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

అందరి ఆరాధ్య దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ అసత్య ఆరోపణలు చేసి,స్వామివారి ప్రతిష్టను అలాగే కోట్లాది మంది భక్తుల మనోభావాలను సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు తీవ్రంగా దెబ్బతీశారని ఓజిలి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన ఓజిలి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాద్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడినీ, భక్తుల విశ్వాసాలనూ వాడుకోవడం కూటమి నాయకుల దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్‌డిఆర్‌ఐ, ఎన్డిడిబి ల్యాబ్‌లు స్పష్టంగా నిర్ధారించాయని తెలిపారు. అయినప్పటికీ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలతో ప్రజలతో పాటు కోట్లాది వెంకటేశ్వరస్వామి భక్తులు తీవ్రంగా చీదరించుకుంటున్నారన్నారు ప్రజల దృష్టిలో పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయిన సీఎం చంద్ర బాబు నాయుడు తన అబద్ధాలను నిజాలుగా చూపించేందుకు ఇంకా ఎన్ని కుట్రలు చేస్తున్నారో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇకనైనా వాస్తవాలను అంగీకరించి ఈదుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, వైస్‌ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు, కొండూరు దామోదర్ రాజు, జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బ రాజు, సర్పంచ్ ప్రభాకర్ రాజు, సుబ్బానాయుడు, మొక్కపాటి వెంకట ప్రసాద్, బట్ట పృథ్వీ యాదవ్, బట్ట అనిల్ యాదవ్, జమ్మల్ల రవి, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## కుప్పం రెడ్డెమ్మ సాహితీ పురస్కారాలకు రచనలు ఆహ్వానం

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి10:**

సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న కవులు, రచయితలను ప్రోత్సహించేందుకు 'శ్రీమతి కుప్పం రెడ్డెమ్మ సాహితీ పురస్కారాల ట్రస్టు' - చిత్తూరు వారు 2025 సంవత్సరానికి గాను పురస్కారాలను ప్రకటించారు. ఈ మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు రచనలను ఆహ్వానిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రోజా ప్రియ, డాక్టర్ నిరంజన్ రెడ్డి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

**ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి పోటీలు**

జిల్లాకు చెందిన కవులు, రచయితల నుంచి నాలుగు ప్రక్రియల్లో రచనలను ఆహ్వానిస్తున్నారు. కథలు (కథానికలు),నవలలు, ఛందోబద్ధ కవిత్వం, వచన కవిత్వం. జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ముద్రితమైన పుస్తకాలు మాత్రమే పోటీకి అర్హము.

**జాతీయ స్థాయి నవలల పోటీ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల్లోని తెలుగు నవలా రచయితల నుంచి జాతీయ స్థాయి పోటీకి రచనలను ఆహ్వానిస్తున్నారు. 2025 సంవత్సరంలో ముద్రితమైన నవలలు దీని కోసం పంపవచ్చు.

**బహుమతుల వివరాలివీ...**

జిల్లా స్థాయిలో ఎంపికైన ఒక్కొక్క ప్రక్రియకు రూ. 10వేలు నగదు, జ్ఞాపిక, శాలువతో సత్కరిస్తారు. జాతీయ స్థాయిలో ఉత్తమంగా ఎంపికైన నాలుగు నవలలకు, ఒక్కొక్క నవలకు రూ. 10వేలు నగదు, జ్ఞాపిక, శాలువతో సన్మానం చేస్తారు.

**రచనలు పంపాల్సిన విధానం**

పోటీలో పాల్గొనే వారు తమ రచనలకు సంబంధించి మూడు ప్రతులను (3 పుస్తకాలు) పంపవలసి ఉంటుంది. రచనలు మార్చి 10వ తేదీలోగా... డాక్టర్ కె. రామలక్ష్మి, రామలక్ష్మి నర్సింగ్ హోమ్, ౨17-434, సుందరయ్య వీధి, చిత్తూరు - 517001. చిరునామాకు పంపాల్సి ఉంటుంది. సాహితీ పురస్కారాల ప్రధానోత్సవ వేదిక, తేదీ వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాలకు స్థానిక కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

చదవండి..

చదివించండి

చిత్తూరు ఎక్స్‌ప్రెస్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143